RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 470 బుధవారం 18 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana



## ఎయిరిండియాకు భారీ ఊరట

**బీ787 విమానాలన్నీ సేఫ్**

**భద్రతా తనిఖీల్లో గుర్తించిన డీజీసీఏ**

ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 రకం విమానాలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) క్లీన్ చిట్ ఇచ్చింది. ఆ విమానాలకు నిర్వహించిన తనిఖీల్లో ప్రధానమైన భద్రతాపరమైన సమస్యలేవీ బయటపడలేదని వెల్లడించింది. 2

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

**గాల్లో ఉండగానే విమానానికి బాంబు బెదిరింపు**

**ఎమర్జెన్సీ ల్యాండింగ్** 2



# సొంత సామాజికవర్గంలో అసంతృప్తులు



విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో ఆ సామాజిక నేతలదే పైచేయి

కులగణన అనంతరం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండాలి

ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా....

తాజాగా జరిగిన మంత్రివర్గ విస్తరణలో కనిపించని ప్రాధాన్యత

అసంతృప్తిలో కాంగ్రెస్ పార్టీ నేతలు

అధిష్టానం ఎలా సంతృప్తి పరుస్తుందో..?

> కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మీద ఆ సామాజికవర్గం అలకబూనిందా? ఎప్పుడూ పైచేయిగా ఉండే?. మమ్మల్ని ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ నారాజ్ అవుతున్నారా? ఇటీవల జరిగిన పరిణామాలను ఆ కుల పెద్దలు అస్సలు జీర్ణించుకోలేకపోతున్నారా? అధికార పార్టీ మీద కోపంగా ఉన్న ఆ సామాజికవర్గం ఏది? ఎక్కడ తేడా కొట్టింది? తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అంటేనే?. రెడ్ల పార్టీ అని ఓ ముద్ర ఉంది. రాజకీయ వర్గాల్లో కూడా ఇదే విస్తృతాభిప్రాయం. లెక్కల ప్రకారం చూసుకున్నా కూడా? ఆ సామాజిక వర్గం ఓటు బ్యాంక్ ఎప్పుడూ? కాంగ్రెస్ పార్టీకే అండగా ఉంటుంది. అలాగే?. పార్టీలో కూడా రెడ్డి నాయకులదే పైచేయిగా నడుస్తూ ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అయినా? విభజన తర్వాత తెలంగాణలో అయినా? ఇది అనాదిగా వస్తున్నదే. తెలంగాణలో కూడా ఇప్పటిదాకా జరిగిన అన్ని పరిణామాల్లో రెడ్డి నేతలదే పైచేయి అయిందిగానీ?? ఇటీవల జరుగుతున్న పరిణామాలతో ఆ సామాజిక వర్గానికి ప్రాధాన్యత తగ్గుతోందా అన్న అనుమానాలు వస్తున్నాయట.

హైదరాబాద్, జూన్ 17, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసిన తర్వాత? సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా ఇవ్వాలని డిసైడ్ అయినట్టు చెప్పుకుంటున్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా మాల, మాదిగ, బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేసింది ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఏ పదవుల భర్తీ అయినా అందులో కచ్చితంగా రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఉండేది. కానీ?తాజాగా జరిగిన మంత్రివర్గ విస్తరణలో రెడ్లకు చోటు లేకుండా పోయింది. దీంతో ఆ సామాజికవర్గం అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. పైగా ఆశావహుల్లో రెడ్డి నాయకులే ఎక్కువగా ఉండటంతో అసంతృప్త స్థాయి కూడా ఎక్కువగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇది రోజురోజుకూ పెరిగిపోతున్న క్రమంలో మరో కొత్త వాదన వినిపిస్తోంది పార్టీ వర్గాల్లో. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత జరిగే విస్తరణలో రెడ్లకు ప్రాధాన్యత దక్కే అవకాశం ఉందని అంటున్నారు.ఇటీవల కాంగ్రెస్

మిగతా 2లో

**ఇరాన్ 'సుప్రీం' ఎక్కడ దాక్కున్నారో తెలుసు**

# కానీ చంపం

**ఖమేనీ ఎక్కడ దాక్కున్నారనే పక్కా సమాచారం ఉంది**

**భేషరతుగా లొంగిపోవడం బెటర్**

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని అన్నారు. అయితే ఖమేనీని లక్ష్యంగా చేసుకోవడం చాలా తేలిక అయినప్పటికీ, ప్రస్తుతానికి అతనిని చంపే ఉద్దేశం తమకు లేదని అన్నారు. 2

# ఢిల్లీలో కుంభవృష్టి

**మధ్యాహ్నం వరకు దంచికొట్టిన ఎండ**

**సాయంత్రానికి కుండపోత వర్షం**

**నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు**

**చెరువులను తలపిస్తున్న రోడ్లు**

**వాహనాల రాకపోకలకు అంతరాయం** 2



# 'లీడర్'

**లీడర్ అంటున్న కవిత**

**నూతన కార్యక్రమానికి శ్రీకారం**

**రాజకీయాల్లో యువతకు 'లీడర్' పేరుతో ఆహ్వానం**

**ప్రశ్నించే తత్వం...రాజకీయాలపై శిక్షణ**

**జాగృతి సైన్యాన్ని తీర్చిదిద్దుకుంటున్నారా...?**





హైదరాబాద్, జూన్ 17, బీఆర్ ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'లీడర్' పేరుతో ఆమె యువతకు ఆహ్వానం పలుకుతున్నారు. రాష్ట్ర స్థాయిలో యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగా తాజాగా తెలంగాణ యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ఆమె ప్రారంభిం చారు. ఇప్పటి వరకు లేని ఈ కార్యక్రమానికి యువత నుంచి మహిళల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి. అయితే.. ఈ కార్యక్రమం వెనుక చాలా పెద్ద వ్యూహమే కవిత రచించి ఉంటారని తెలుస్తోంది.ప్రస్తుతం రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఆమె ప్రారంభించారు. అయితే..త్వరలోనే దీనిని జిల్లాల స్థాయికి కూడా తీసుకువెళ్లనున్నట్టు కవిత చెప్పుకొచ్చారు. ఈ శిక్షణలో భాగంగా ప్రశ్నించే తత్వాన్ని, రాజకీయాలను కూడా యువతకు నేర్పనున్నారు. వాస్తవానికి బీఆర్ ఎస్ తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం లేదు. కేవలం కవిత నేతృత్వంలోని జాగృతి తరఫునే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇటీవల కాలంలో ఆమె బీఆర్ ఎస్ నాయకత్వంపై ఎదురు దాడి చేస్తుండడం.. ఆమె తండ్రి మాజీ సీఎం కేసీఆర్ ను దేవుడు అనడం.. ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని చెప్పడం తెలిసిందే



# గో సంరక్షణకు ఎంత ఖర్చుకైనా వెనకాడం

మొదటి విడతలో 4 ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు

గో సంరక్షణకు సమగ్ర పాలసీ రూపొందించాలి

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

వివిధ రాష్ట్రాల విధానాల అధ్యయనానికి

ముగ్గురు అధికారులతో కమిటీ

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర గోసంరక్షణ విధానం రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీనికోసం పలు రాష్ట్రాల్లో విధానాలను అధ్యయనం చేసేందుకు 3 అధికారులతో కమిటీ నియమించారు. పశు సంవర్థకశాఖ స్పెషల్ సీఎస్ సవ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్‌తో పాటు వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావుతో కూడిన కమిటీని గోసంరక్షణపై లోతుగా అధ్యయనం చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.రాష్ట్రంలో గోవుల సంరక్షణపై సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోసంరక్షణే లక్ష్యంగా పాలసీని తయారు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. తగిన స్థలం లేకపోవడం లాంటి సమస్యలతో గోవులు తరచూ మృత్యువాత పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడతలో రాష్ట్రంలోని 4 ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని రేవంత్

మిగతా 2లో

**గచ్చిబౌలిలో**

## కూల్చివేతలు

**ఎఫ్‌సీఐ కాలనీలో ఉద్రిక్తత**

**ఎఫ్‌సీఐ లేఔట్‌లో రోడ్డు ఆక్రమిస్తున్నారని హైడ్రాకు ఫిర్యాదు** 2

**అక్రమనిర్మాణాలను నేలమట్టం చేసిన హైడ్రా**



బనకచర్లతో తెలంగాణకు

## నష్టం లేదు

**బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు**

**సీడబ్ల్యూసీ ఆమోదం తర్వాతే డీపీఆర్: ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు**



2

### ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

ఢిల్లీ: మస్కట్- ఢిల్లీ వెళ్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది విమానాన్ని నాగ్‌పూర్ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. మరోవైపు మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తడం వల్ల సర్వీసును రద్దు చేశారు.ఇండిగో విమానం 6ఇ- 2706 మంగళవారం మస్కట్ నుంచి కొచ్చికి వచ్చింది. అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లేందుకు టేకాఫ్ అయ్యింది. కొద్దిసేపటికి ఈ విమానం నంబర్‌ను ప్రస్తావిస్తూ ఇండిగో అధికారిక మెయిల్? ఐడీకి బెదిరింపు వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది విమానాన్ని నాగ్?పుర్?కు మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. అనంతరం విమానంలో ప్రయాణికులందరినీ కిందకి దించేశారు. బాంబు స్క్వాడ్ బృందం తనిఖీలు చేసింది. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు. ఈ విమానంలో ఆరుగురు సిబ్బంది సహా 157 మంది ప్రయాణికులు ఉన్నారు.

### ఢిల్లీలో కుంభవృష్టి

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ లో కుంభవృష్టి కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం పడటంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై భారీగా వరదనీరు నిలువడంతో చెరువులను తలపిస్తున్నాయి. దాంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిపాల్‌పూర్ ఏరియాలోని ఓ కూడలిలో వరదనీరు నిలువడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. మహదేవ్ రోడ్, వీడీ మార్గ్, నోయిడా సెక్టార్ 11 తదితర ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం కుంభవృష్టి పడింది. మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టాయి. సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆ వెంటనే భారీగా వర్షం మొదలైంది. మహిపాల్‌పూర్ ఏరియాలో రోడ్లపై వరదనీరు నిలువడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

### ఇమ్మిగ్రేషన్ నిర్బంధంలో మాజీ ఎమ్మెల్యే

బెంగళూరు: వైఎస్సార్సీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మద్యం కేసులో ఏ38 నిందితుడిగా చేర్చారు. మొత్తం ఆరుగురు నిందితుల జాబితాను మెమో రూపంలో సిట్ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టులో దాఖలు చేశారు. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బెంగళూరు విమానాశ్రయం ఇమ్మిగ్రేషన్ నిర్బంధంలోనే ఉన్నారు. విజయవాడ నుంచి సిట్ బృందం బెంగళూరుకు బయలుదేరింది. రేపు చెవిరెడ్డిని విజయవాడ సిట్ కార్యాలయానికి తీసుకురానున్నారు.మద్యం కేసులో కీలక పరిణామాలు జరుగుతున్నాయి. వైఎస్సార్సీపీ కీలక నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని నిందితుడిగా చేరుస్తూ సిట్ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేశారు. ఎఫ్ఐఆర్‌లో ఏ38 నిందితుడిగా చెవిరెడ్డిని పేర్కొన్నారు. ఆయనతో పాటు మరో ఐదుగుర్ని నిందితులుగా చేర్చారు. దీంతో ఈ కేసులో నిందితుల సంఖ్య 39 కి చేరింది. వెంకటేశ్ నాయుడు, నవీన్, బాలాజీ, హరీష్, మోహిత్ రెడ్డిలను నిందితులుగా పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు 7గురు నిందితులను అరెస్ట్ చేశారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి రాజ్ కెసిరెడ్డి నుంచి మద్యం కమిషన్ల నగదు చేరిందని వాటిని గత ఎన్నికల్లో ఖర్చు చేశారని సిట్ అధికారులు గుర్తించారు. దీనికి తగిన ఆధారాలు సేకరించారు. ఇటీవల చెవిరెడ్డి గన్ మెన్లను సిట్ విచారించింది. కీలక సమాచారం రాబట్టింది. ఈరోజు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బెంగళూరు నుంచి విదేశాలకు వెళ్లేందుకు యత్నించారు. చెవిరెడ్డి లుక్ అవుట్ సర్క్యులర్ ఉండటంతో బెంగళూరు విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు చెవిరెడ్డిని నిలువరించారు. వెంటనే ఏపీ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సిట్ ఇన్ ఛార్జ్ ప్రత్యేక బృందాన్ని బెంగళూరుకు పంపారు. సిట్ అధికారులు బెంగళూరు చేరే వరకు ఇమ్మిగ్రేషన్ అధికారుల నిర్బంధంలోనే చెవిరెడ్డి ఉంటారు. సిట్ అధికారులు చెవిరెడ్డిని విజయవాడ సిట్ కార్యాలయానికి నేడు మధ్యాహ్నానికి తీసుకొచ్చే అవకాశం ఉంది. చెవిరెడ్డితో పాటు మరో నిందితుడు వెంకటేశ్?ను కూడా సిట్ కార్యాలయానికి తీసుకురానున్నారు.

### బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు

అమరావతి: తెలంగాణలో అంతర్గత రాజకీయ పోరు కోసమే పోలవరం-బనకచర్లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. నికర జలాల్ని ఈ ప్రాజెక్టు కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ వాడట్లేదనే విషయాన్ని ఎగువ రాష్ట్రాలు గ్రహించాలని కోరారు. తెలంగాణ ప్రాజెక్ట్?లు అడ్డుకోవాలనే దురుద్దేశాలు చంద్రబాబుకు, ఏపీ ప్రభుత్వానికి ఎప్పుడూ లేవని తేల్చిచెప్పారు. దిగువ పరివాహక ప్రాంతానికి నదీ జలాల చట్టంలోనే ప్రత్యేక హక్కులున్నా తమ సీఎం చంద్రబాబు రెండు తెలుగు రాష్ట్రాలు సమానమేననే భావనతో వ్యవహరించారని గుర్తుచేశారు.పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వాస్తవాల పేరిట జలవనరుల శాఖ మంత్రి మంత్రి నిమ్మల రామానాయుడు అమరావతి సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాయలసీమ దాహార్తి తీర్చి ఆ ప్రాంత కరవు నివారణ కోసం సముద్రంలో కలిసే 200 టీఎంసీల వృథా నీటిని ఈ ప్రాజెక్టు కోసం వాడుకుంటున్నామని వివరించారు. దీనికి అభ్యంతరాలు పెడుతున్న వారికి తెలంగాణలో అనుమతులు లేకుండా చేపట్టిన ప్రాజెక్టులకు నిబంధనలు ఎందుకు వర్తించదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.'ఎన్నో ప్రాజెక్టులు కేసీఆర్ ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టలేదా? దిగువ రాష్ట్రమైన ఏపీ ప్రయోజనాలు పట్టించుకోకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా అనేక ప్రాజెక్టులు చేపట్టారు. కానీ ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్న బనకచర్లపై అభ్యంతరాలు చెబుతున్నారు. చంద్రబాబుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలు ముఖ్యం. అందుకే అనుమతులు లేకుండా చేపట్టిన తెలంగాణ ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పలేదు' అని నిమ్మల వ్యాఖ్యానించారు.

# సొంత సామాజిక వర్గంలో అసంతృప్తులు

పార్టీలో పదవుల భర్తీ కూడా జరిగింది. ఉపాధ్యక్షులు, పార్టీ ప్రధాన కార్యదర్శి పదవుల భర్తీలో కూడా జనాభఆ ప్రాతిపదికన తీసుకున్నారు. ఇందులో 68 శాతం బీసీ, ఎస్సీ, మైనార్టీలకు కేటాయించారు. అంతవరకు బాగానే ఉందిగానీ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు కొందరు పార్టీ నాయకులు. సామాజిక న్యాయం చేయాలన్న ఆలోచన మంచిదే గానీ పార్టీకి వెన్నెముకగా ఉన్న సామాజిక వర్గాలను దూరం చేసుకోవడం కూడా మంచిది కాదంటూ సలహాలిస్తున్నారట. అటు సోషల్ జస్టిస్ పేరుతో కనీసం ప్రభుత్వం కానీ? పార్టీ నాయకత్వం గానీ జనంలోకి వెళ్లి చర్చించే ప్రయత్నం చేయడం లేదు. తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం పనులు చేసుకుంటూ పోతోందిగానీ ఆ విషయాన్ని ఆయా వర్గాలకు చేర్చాల్సిన పార్టీ మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి కార్యాచరణ తీసుకోలేదు. దీంతో కొత్తగా అమలు చేస్తున్న సామాజిక న్యాయం కారణంగా ఏయే వర్గాలు ఎంత బెనిఫిట్ అవుతాయన్న వివరాలు కనీసం ఆ కులాలకు కూడా చేరడం లేదు. ఇలాంటి వాటిని పూర్తిస్థాయిలో చెప్పుకోగలిగినప్పుడే ఇటు పార్టీకి, అటు ప్రభుత్వానికి ఉపయోగం అన్నది నేతల అభిప్రాయం. కానీ అంతా అలా మాట్లాడుకునే వాళ్ళేగానీ క్షేత్ర స్థాయిలో చెప్పే ప్రయత్నం మాత్రం ఎవ్వరూ చేయడం లేదన్న అసంతృప్తి పెరుగుతోంది. పార్టీకి వెన్నంటి ఉన్న సామాజిక వర్గాలకు దగ్గరవడం ఒక ఎత్తయితే మారుతున్న పరిస్థితుల్లో అనుసరించే వ్యూహాలను జనంలోకి విస్తృతంగా తీసుకుపోవడం మరో ఎత్తు. కానీ? ఆ పని మాత్రం జరగడం లేదని చెప్పుకుంటున్నారు. పార్టీ నాయకత్వం ఆ దిశగా ఆలోచిస్తేనే ఉపయోగం అన్న అభిప్రాయం బలపడుతోంది. సామాజిక న్యాయం పరంగా మెజార్టీ జనాభాకు మెజార్టీ పద వులన్న సూత్రాన్ని పాటిస్తూ పార్టీకి వెన్నుదన్నుగా ఉండే కులాలను సంతృప్తి పరచడం కత్తిమీద సామే అయినా చాలా జాగ్రత్తగా చెయ్యక తప్ప దని అంటున్నారు పరిశీలకులు. దీంతో ప్రస్తుతం నారాజ్‌గా ఉన్న రెడ్లను కాంగ్రెస్ అధిష్టానం ఎలా సంతృప్తి పరుస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

### లీడర్ అంటున్న కవిత

.ఈ క్రమంలో ఆమె బీఆర్ ఎస్ జెండాను పక్కన పెట్టి జాగృతి పతకాన్ని ధరిస్తుండడం.. కార్యకర్తలు, నాయకులను కలిసినప్పుడు కూడా ఇదే పంథాలో ముందుకు సాగుతుండడం వంటివి ఆమె కొత్త అజెండాకు ఏదో పునాదులు వేస్తున్నారన్న చర్చకు బలాన్నిచేకూరుస్తున్నాయి. అయితే.. దీనిపై స్పష్టత లేకపోయినా.. ప్రస్తుతం చేపట్టిన 'లీడర్' కార్యక్రమం ద్వారా తన సైన్యాన్ని ఆమె స్వయంగా తీర్చిదిద్దుకుంటున్నారన్న చర్చ అయితే రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇలా చేయడం ద్వారా కవిత భవితను రూపొందించుకుంటున్నారని కూడా పరిశీలకులు చెబుతున్నారు. మరి ఇది నిజంగానే ఆమెకు బలాన్ని చేకూరుస్తుందా? లేక.. వ్యూహం ఏంటి? అనేది చూడాలి. ఏదేమైనా.. కవిత ప్రారంభించిన లీడర్ కార్యక్రమం ఏమేరకు సక్సెస్ అవుతుందో కూడా చూడాలి.

### గో సంరక్షణకు ఎంత ఖర్చుకైనా వెనకాడం

రెడ్డి సూచించారు. వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు విశ్వవిద్యాలయం సమీపంలో విశాలమైన గోశాలలు నిర్మించాలని తెలిపారు. భక్తులు సమర్పించే కోడెల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. వేములవాడ సమీపంలో కనీసం 100 ఎకరాల్లో గోశాల ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గో సంరక్షణ కోసం ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు ముఖ్యమంత్రికి అందజేశారు. సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇరాన్ 'సుప్రీం'ఎక్కడ దాక్కున్నారో తెలుసు కానీ చంపం

అమెరికా: ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రతరమవుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని అన్నారు. అయితే ఖమేనీని లక్ష్యంగా చేసుకోవడం చాలా తేలిక అయినప్పటికీ, ప్రస్తుతానికి అతనిని చంపే ఉద్దేశం తమకు లేదని అన్నారు. తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్ వేదికగా స్పందించిన ట్రంప్, ఇరాన్ సుప్రీం లీడర్? ఖమేనీ బేషరతుగా లొంగిపోవాలని హెచ్చరికలు జారీచేశారు.ఇరాన్ గగనతలమంతా తమ నియంత్రణలోనే ఉందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ వద్ద స్కై ట్రాకర్లు, గగనతల రక్షణ వ్యవస్థలు వద్ద ఉన్నాయని, అయినప్పటికీ వాటిని అమెరికా సాంకేతికతతో పోల్చుకోలేమని ట్రంప్ అన్నారు.మరోవైపు ఇరాన్ సైనిక స్థావరాలు, అణుశుద్ధి కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. అందుకే ఇరాన్? సుప్రీం లీడర్ ఖమేనీని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలుస్తోంది. ఈశాన్య టెహ్రాన్‌లోని ఓ బంకర్‌లో కుటుంబంతో కలిసి ఖమేనీ తలదాచుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరికలు చేశారు.మరోవైపు ఇరాన్‌పై చేస్తున్న దాడులను ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు సమర్థించుకున్నారు. ఇరుదేశాల మధ్య సంఘర్షణను పెంచడం కంటే త్వరగా యుద్ధాన్ని ముగించడమే తమ లక్ష్యమని పేర్కొ న్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమారిస్తేనే దీనికి ఓ ముగింపు ఉంటుందంటూ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, అంతకు ముందు ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని చంపేందుకు ఇజ్రాయెల్ పథకం రచించిందని, దీన్ని డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించారనే వార్తలు కూడా వచ్చాయి.

### ఎయిరిండియాకు భారీ ఊరట

ఎయిర్ ఇండియా వద్దనున్న బోయింగ్ 787 రకం విమానాలన్నింటి నిర్వహణ వ్యవస్థలు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగానే ఉన్నాయని డీజీసీఏ తెలిపింది. మంగళవారం డీజీసీఏ డైరెక్టర్ జనరల్ ఫైజ్ అహ్మద్ కిద్వాయ్ ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లకు చెందిన ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎయిరిండియా విమానాల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై ఈసందర్భంగా ఎయిర్ ఇండియా అధికారులను డీజీసీఏ ప్రశ్నించినట్లు తెలిసింది. వారి నుంచి తగిన వివరాలను సేకరించినట్లు సమాచారం. అనంతరం డీజీసీఏ నుంచి ఒక ప్రకటన వెలువడింది. ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 రకం విమానాల్లో ఆందోళనకర రీతిలో భద్రతాపరమైన సమస్యలు లేవని ఆ ప్రకటనలో ప్రస్తావించారు. అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరిగిన మరుసటి రోజే (జూన్ 13న) ఎయిరిండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాలపై డీజీసీఏ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆ మోడల్‌కు చెందిన అన్ని విమానాలను పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని నిర్దేశించింది. దీంతో ఎయిరిండియా వద్దనున్న బోయింగ్ 787-8 రకానికి చెందిన 26, బోయింగ్ 787-9 రకానికి చెందిన 7 విమానాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలు జరుగుతుండటం వల్లే జూన్ 12 నుంచి జూన్ 17 వరకు బీ787 రకం విమానాలతో నడిచే 66 విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఈ వ్యవధిలో బీ787 రకానికి చెందిన విమానాలతో 248 సర్వీసులను ఎయిరిండియా నడిపింది.

# భాషల ఆధారంగా భారతదేశం విడిపోవడాన్ని భరించలేం

### జాతీయ విద్యా విధానం ఒక గేమ్ ఛేంజర్

### అన్ని రాష్ట్రాలు దాన్ని అమలు చేయాలి

### ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ విజ్ఞప్తి

ఢిల్లీ: ప్రపంచంలోనే అత్యంత ఉత్కృష్టమైన భారతదేశాన్ని భాషల ఆధారంగా విడదీయడాన్ని భరించలేమని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అన్నారు. దేశ భవిష్యత్తు, శ్రేయస్సును పరిగణనలోకి తీసుకుని ఈ భయంకరమైన 'తుఫాన్'ను అధిగమించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు జాతీయ విద్యా విధానం 2020ని అమలు చేయాలని ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఎందుకంటే ఇది విద్యారంగంలో ఒక 'గేమ్ ఛేంజర్' అవుతుందని, దేశాభివృద్ధిని మరింతగా పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.పుదుచ్చేరి విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా ఉన్న జగదీప్ ధన్‌ఖడ్ ఎవరి పేరు చెప్పకుండా పరోక్ష విమర్శలు చేశారు. దేశంలో కొంత మందికి ఇతర భాషలు అంటే వ్యతిరేకత ఉందని విచారం వ్యక్తం చేశారు."గత దశాబ్దకాలంలో జరిగిన అసాధారణ అభివృద్ధి ఫలితంగా భారత్ ప్రపంచంలోనే అత్యంత ఆకాంక్షాత్మక దేశంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో మన దేశాన్ని భాష పేరిట ఎలా విభజించగలుగుతాం" అని ఆయన ప్రశ్నించారు.

ప్రపంచంలో ఏ దేశంలో కూడా భారత్‌లో ఉన్నన్ని భాషలు లేవు. సంస్కృతానికి ప్రపంచ ప్రాముఖ్యత ఉంది. మన దేశంలో పాలీ, ప్రాకృతం, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, ఒడియా, మరాఠీ, బెంగాలీ, అస్సామీ అనే 11 శాస్త్రీయ భాషలు ఉన్నాయి."పార్లమెంట్‌లో సభ్యులు 22 భాషల్లో ప్రసంగించడానికి అనుమతిస్తారు. మన భాషలు దేశ సమగ్రతను సూచిస్తాయి. సనాతన ధర్మం ఒకే ఉన్నత లక్ష్యం కోసం కలిసి పనిచేయడానికి బోధిస్తుంది" అని జగదీప్? ధన్?ఖడ్ అన్నారు. 'మన దేశ గమ్యస్థానాన్ని చూడండి. భవిష్యత్‌ను పరిగణనలోకి తీసుకోండి. భాషల పేరిట దేశాన్ని విడదీయాలనే వాదనను అధిగమించండి' అని ఆయన కోరారు.'జాతీయ విద్యావిధానం ప్రపంచంలోనే అత్యుత్తమ విధానం. ఇది విద్యార్థులు తమ ప్రతిభను, సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి, ఒకటి కంటే ఎక్కువ కోర్సులు నేర్చుకోవడానికి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది' అని ఆయన అన్నారు.రాజ్యాంగ నిర్మాతలు భాషల విషయంలో రాజకీయ ఘర్షణలు అవసరం లేకుండా విధానాన్ని రూపొందించారు. ఇందులో ఎలాంటి గందరగోళం లేదని అందరూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.



# కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే
## పోలీసు వారికి సమాచారం అందించాలి



మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగారం,వెంకటాపురం గుత్తి కోయ గ్రామాల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ను ఏర్పాటు చేసిన పోలీసులు మంగళవారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఓఎస్డి నరేందర్ సూచనలతో టేకులపల్లి సిఐ టి.సురేష్ ఆధ్వర్యంలో అళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగారం,పెద్ద వెంకటాపురం గుత్తి కోయ గ్రామాలలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రాగ్రామ్ ను నిర్వహించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని,అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా కల్పించారు.అలాగే తెలియని వ్యక్తులు తమ తమ గ్రామాలలోకి ప్రవేశిస్తే వారికి ఆశ్రయం కల్పించొద్దని టేకులపల్లి సిఐ సురేష్ సింగారం,వెంకటాపురం గుత్తికోయ గ్రామస్తులకు తెలియజేశారు.ఇటీవల వరుస ఎదురు కాల్పులు,అరెస్టుల వలన అసాంఘీక శక్తులు తమ రక్షణ కోసం చత్తీస్గడ్ ప్రాంతానికి దగ్గరగా ఉన్న తెలంగాణలోని సరిహద్దు గ్రామాల్లోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున గుర్తు తెలియని వ్యక్తులు,మావోయిస్టు సానుభూతిపరులు మీ గ్రామానికి మీ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు కనిపిస్తే స్థానిక పోలీసులకు లేదా 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని,అట్టి సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికి తగిన నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అసాంఘిక వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని వారికి దూరంగా ఉండాలని తెలియజేశారు. యువత మంచిగా చదువుకొని ప్రభుత్వ ,ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు సంపాదించాలని,క్రీడల్లో రాణించాలని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎస్సై ఎం.సోమేశ్వర్ మరియు టి జి ఎస్ పి సిబ్బంది , స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొనడం జరిగినది

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: -కోడెల మల్లేష్ కొండపాక మండలంలోని రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన కొమ్మిరే లక్ష్మి కి రూ 11 వేల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడెల మల్లేశం అందజేశారు. ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు వారికి అండగా నిలువాలని కేసీఆర్ సూచన మేరకు ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తామని తెలిపారు.



# బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం



మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం కొమరవెల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో,కొమురవెల్లి మండల అధ్యక్షురాలు బూర్గోజు స్వరూప ఆధ్వర్యంలో పదకొండు, ఏళ్ల నరేంద్ర మోడీ పాలన వికసిత్ భారత్ సంకల్ప సభ" మరియు కరపత్రాల పంపిణీ మండల కేంద్రంలో జరిగింది. ముఖ్యఅతిథిగా తోకల ఉమారాణి, హాజరై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ, నాయకత్వంలో దేశం పురోగమిస్తుందని అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కొమురవెల్లి మండలంలోని ప్రతి ఇంటి గడపకు చేరవేయాల్సిన గురుతర బాధ్యత బిజెపి కార్యకర్తలకు ఉన్నదని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కొమురవెల్లి మండలంలో కాషాయ జెండా ఎగురవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కుడి మల్లేశం,బిక్షపతి రెడ్డి,వగలబోయిన నారాయణ,పుట్ట కనకయ్య మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల దేవి శ్రీనివాస్, బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన




మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ నియోజకవర్గ: జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణం లోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ పెద్దమ్మ గడ్డ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల ప్రొబిషనరీ ఎస్ఐ సమత, హుస్నాబాద్ షీటీమ్ బృందం అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దు విద్యార్థి దిశ చాలా కీలకం సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారు సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి ప్రొబిషనరీ ఎస్ఐ సమత మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ అనురాధ ఐపీఎస్, ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.కష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు, షీటీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్
## చెక్కుల పంపిణీ




మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా:ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వానికి పెను భారమైన పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రగతి కోసం పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో అమలవుతాయని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని షామీర్పేట్ మండలంలోని ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ లో మంగళవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. మల్కాజిగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ లతో కలిసి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఛీఫ్ విప్ మాట్లాడుతూ ఆర్థిక భారం ఉన్న పేదల సంక్షేమం విడువమని, ఇచ్చిన హామీలను పక్కాగా నెరవేరుస్తామని అన్నారు. అన్ని పార్టీలకతీతంగా ఎంతో పెద్దఎత్తున ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు హాజరు కావడంఈ కార్యక్రమాన్ని పండుగగా చేసుకోవడం ఎంతో హర్షనీయమన్నారు. జిల్లాలో మొత్తం 805 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 5 లక్షల 93 వేల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఛీఫ్ విప్ పంపిణీ చేసారు. మేడ్చల్ మండలంలో 139 లబ్దిదారులకు రూ. 1,39,16,124/-, శామీర్ పేట్ మండలంలో 71 మంది లబ్దిదారులకు రూ.71,08,236/-. మూడుచింతలపల్లి మండలంలో 27 మంది లబ్దిదారులకు గాను రూ.27,03,132/-, కీసర మండలంలోని 136 మంది లబ్దిదారులకు రూ.1,36,15,776/-, కాప్రా జవహార్ నగర్ మండలానికి గాను 81 మంది లబ్దిదారులకు రూ.81,09,396/-, ఘట్కేసర్ మండలంలో 131 మంది లబ్దిదారులకు రూ.1,31,15,196/-, మేడ్ పల్లి మండలానికి గాను 220 మంది లబ్దిదారులకు రూ. 2,20,25,520/-ల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి మేడ్చల్ జిల్లా కళాకారులు ప్రభుత్వ పథకాలపై పాడిన పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, ఘట్కేసర్ తహసీల్దారు రజిని, కీసర తహసీల్దారు అశోక్, మూడుచింతపల్లి తహసీల్దారు నర్సింహారెడ్డి, కాప్రా తహసీల్దారు సుచరిత, మేడ్పల్లి తహసీల్దారు హసీన, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే

మనప్రజాప్రతినిధి//చేగుంట,: అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని, చేగుంట మండల పరిధిలోని చందాయిపేట్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్య రాజు అన్నారు,గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాభవాని ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అమ్మ వారికీ వడిబియ్యం పోసారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దయతో వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంట పండి, ప్రజలు సుఖ సంతోషాలతో, ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు అనంతరం ,ఉత్సవ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



-దుర్గ భవాని ఉత్సవాలలో పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్

# బీమా కంపెనీల టెండర్లను
## వెంటనే రద్దు చేయాలి

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ:భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదవశాత్తు లేదా సహజ మరణం పొందినా క్లెయిమ్ చేసుకోవడానికి ప్రైవేట్ బీమా రంగానికి అప్పజెప్పాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ (టీఎస్ బీసీ డబ్ల్యూయూ) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు చేర్యాల ప్రాంత నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా అందె అశోక్ వారు మాట్లాడుతూ... భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో కోట్ల నిధులున్నా కార్మికులకు నిధులు మంజూరు చేయకుండా బీమా కంపెనీలకు అప్పుజెప్పడం విచారకరమని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీమా కంపెనీలకు అప్పజెప్పే టెండర్లను వెంటనే రద్దు చేయాలన్నారు. లేదంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు



-ఏఐటీయూసీ బీసీడబ్ల్యూయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్
-లేబర్ కమిషనర్ ధర్నాలో చేర్యాల నాయకులు

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:మంగళవారం రోజున చేర్యాల ఎస్సై నిరేష్ మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ ఆకునూరు మద్దూరు తోర్నాల గ్రామాలలో గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ అనురాధ ఐపిఎస్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని ఇరవై నాలుగు,గంటలు



పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్‌లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు.

# అనుమతులు లేని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

మనప్రజాప్రతినిధి// మానకొండూర్: ఇల్లంతకుంట మండలం లోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సరైన పత్రాలు లేకున్నా అనుమతి లేకున్నా అడ్మిషన్స్ చేసుకొని అలాగే బస్సులు లకు ఫిట్నెస్ లేకున్నా సరైన పత్రాలు లేకున్నా కూడా నడుపుతూ మండల ప్రజలను మోసం చేస్తున్నప్పటికి మండల జిల్లా విద్యాధికారులు మాత్రం నిమ్మకు నిరీక్కినట్టు వ్యవహారిస్తున్నారు అని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కేమ్ నాగరాజు అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్న అలాగే నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ యూనిఫామ్, బుక్స్ ఇతర సామాగ్రి అధిక రేటుకు అమ్ముతున్న కూడా వాటి పై చర్యలు తీసుకోవాలి అన్నారు. రానున్న రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాలు చేస్తాం అని అన్నారు.




-ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కెం నాగరాజు

# సాఫీగా జరుగుతున్న మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ 3 లక్షల 3 వేల 596 మంది రేషన్ కార్డులకు అందిన మూడు నెలల రేషన్ జూన్ 30 వరకు రేషన్ షాపులలో రేషన్ బియ్యం పంపిణీ ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను తనిఖీ చేసిన డిసిఎస్ఓ ఖమ్మం జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ పంపిణీ



ప్రక్రియ సాఫీగా జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ తెలిపారు.మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను డిప్యూటీ తహసిల్దార్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ మాట్లాడుతూలి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ నెలలో 3 నెలల రేషన్ ను రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, దీని కోసం మన జిల్లాకు 21 వేల 915 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం స్టాక్ వచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 4 లక్షల 15 వేల 904 రేషన్ కార్డులకు ఇప్పటి వరకు 3 లక్షల 3 వేల 596 రేషన్ కార్డులకు రేషన్ షాప్ ల నుంచి మూడు నెలల రేషన్ అందిందని అన్నారు. రేషన్ బియ్యం సరఫరా అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అక్రమ బియ్యం రవాణా జరగకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో, ఆర్డిఓ ల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని అన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్లు చేపట్టిన తనిఖీలలో భాగంగా ఖమ్మం అర్బన్, పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, తల్లాడ మండలాల్లో ఇప్పటి వరకు 5 అక్రమ బియ్యం రవాణాదారులపై 6 ఏ కేసులు నమోదు చేసి 7 లక్షల 29 వేల రూపాయల విలువ గల 213 క్వింటాళ్ల సన్న బియ్యంతో పాటు 12 లక్షల 50 వేల రూపాయల విలువ గల 3 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.రేషన్ డీలర్లు రేషన్ కార్డుదారులకు మూడు నెలల బియ్యం సక్రమంగా అందించాలని, జూన్ 30 వరకు అన్ని రేషన్ షాపులు తెరిచి ఉంచి బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ కార్డుదారులు తప్పని సరిగా తమ రేషన్ తీసుకుని వెళ్లి సన్నబియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం బయట అమ్మితే రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని, అలాగే కొన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు.

# రైతన్న మళ్ళీ మోసపోతే గోస పడతారు..

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా: -మచ్చ వేణుగోపాల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు..స్థానిక సంస్థల ఎన్నికల కోసం రైతులకు రైతు భరోసా ఎర వేస్తున్న రేవంత్, రైతుల గోసను పట్టించుకోకుండా మొద్దు నిద్రలో రేవంత్ సర్కార్, 18 నెలల్లో 600 పైగా రైతులు ఆత్మహత్యలు నోరు మెదుపని కాంగ్రెస్ ప్రభుత్వం, 18 నెలల కాంగ్రెస్ పాలనలో 4 దఫాల రైతు భరోసాకు ఎగనామం పెట్టిన రేవంత్, పార్లమెంట్ ఎన్నికల ముందు ఆఖర్లో కేసీఆర్ గారి రైతు బంధు ఇచ్చి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ తర్వాత రైతు భరోసాపై కేబినెట్



కమిటీ అని సంవత్సరం పాటు కాలయాపన, ఈ ఏడాది జనవరి 26న రైతుల ఖాతాల్లో టకీ టకీమని పైసలు పడతాయని మోసం చేసిన రేవంత్, నేటికీ 25% కూడా రైతుల ఖాతాల్లో పడని రైతు భరోసా పైసలు, ఇప్పుడు మళ్ళీ ఓట్ల కోసం స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా ఇవ్వడానికి సిద్ధం అని ప్రకటన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు కచ్చితంగా తగిన బుద్ధి చెబుతారు..

# మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షులు రవి ముదిరాజ్

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా:మేడ్చల్ నియోజక వర్గంలో అంత నా ఇష్టం అని పార్టీ కార్యక్రమాలకు కార్యకర్తలను దూరం చేస్తున్న ఒకవర్గం నాయకుడు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కొరకు పార్టీ అధికారం కొరకు ఎంతో మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్ట పడితేనే ఈ రోజు తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, కానీ మేడ్చల్ నియోజక వర్గం లో కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్య కర్తలను వర్గాలుగా విభజించి పాలిస్తున్నారు,ఎందుకంటే ఈ రోజు రాష్ట ప్రభుత్వం పేదింటి ఆడ బిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపడానికి కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమం మేడ్చల్ నియోజక వర్గంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారి హాజరు కావడం జరిగింది, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలాగే ముఖ్య కార్య కర్తలకు చాలా మంది కి ఈ కార్యక్రమం గురించి ఎలాంటి సమాచారం లేకుండా నిర్వహించడం బాధాకరం,ఒక వర్గానికి చెందిన నాయకులు మాత్రమే



ప్రభుత్వ పథకాలకు ఇలాంటి కార్యక్రమాలకు వారికి వారే లీడర్లుగా మాకు ఎవరితో సంబంధం లేకుండా నిర్వహించడం విడ్డూరంగా ఉందని మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు,మాకు మేమే"మేము చెప్పిందే వేదం.. అన్నట్లు గా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యక్రమాలు నిర్వహిస్తూ పోతువుంటే, మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీలో ఉన్నట్ల లేనట్ల, అలాంటి పార్టీ కార్యకర్తల వారికి మీరు ఏమని సమాధానం చెబుతారు అనిప్రశ్నిస్తున్న,అలాగ్ కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలకు మాకు నచ్చిన వాళ్ళకే సమాచారం ఇస్తాం,మాకు నచ్చని వాళ్లకు సమాచారం ఇవ్వము, రోజు మాతో పాటు వెనుక తిరిగే వాళ్ళకు మాత్రమే పార్టీ కార్యక్రమాలకు సమాచారం ఇస్తాం,అని చెబితే బాగుంటుంది అని నా అభిప్రాయం,ఇలాంటి ఓటెంత్తు పోకడలు ఇలాంటి గ్రూపు రాజకీయాలు చేసే ప్రతి ఒక్కరూ మానుకుంటే పార్టీకి పార్టీని నమ్ముకున్న చాలా మందికి అంత మంచే జరుగుతుంది,లేదంటే మేడ్చల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాన్ని గౌరవ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి దగ్గరకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లి వారికి పిర్యాదు ఇవ్వడానికి వెనుకకు పోము అని తెలియజేస్తూన్నాను ,ఎకనైనా అలాంటి గ్రూపు రాజకీయాలు మానుకొని ప్రతి కార్యకర్తలను అందరిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా ముందుకు పోవాలి అని తెలియజేస్తూ జి రవి ముదిరాజ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం అధ్యక్షులు.


# జీవితాలతో చెలగాటం

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:టెలికాం వినియోగదారుల సమస్యలను పరిష్కరించిన అధికారి గుర్వయ్య కి కృతజ్ఞతలు..: పోకలఅత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వరంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించిన అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గురువయ్య కి కృతజ్ఞతలని సెంట్రల్ టెలికాం మాజీ బోర్డు మెంబర్ పోకల వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండలంలోని పొనుగోడు బిఎస్ఎన్ఎల్ టవర్ లో అధికారులు ఏర్పాటు చేసిన బ్యాటరీలను పరిశీలిస్తూ ఆయన మాట్లాడారు. బ్యాటరీలు పనిచేయకుండా పోయాయని, దీంతో బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది అన్నారు. ఇప్పటికే ప్రైవేటు సంస్థలు విపరీతమైన చార్జీలు పెంచి ప్రజా జీవితాలతో చెలగాటమాడుతున్నాయన్నారు. కేంద్రంలోని భారతీయ జనతా ప్రభుత్వం టెలికాం రంగానికి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో నిధులు కేటాయించి పేద ప్రజలకు తక్కువ రీఛార్జిలతో అందుబాటులోకి తీసుకురావడం అత్యంత గొప్ప విషయం అన్నారు. పొనుగోడు టవర్ లో బ్యాటరీ బ్యాకప్ లేక చాలామంది వినియోగదారులు పడుతున్న ఇబ్బందులను అసిస్టెంట్ జనరల్



మేనేజర్ గురవయ్య గారి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఈ ఉన్నతాధికారి నూతన బ్యాటరీలను అమర్చి సమస్యను పరిష్కరించినందుకు గరిదేపల్లి మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇదేవిధంగా మన గ్రామానికి చెందిన మిడిసినమెట్ల కేశవ్ ఎప్పటికప్పుడు సమస్యను నా దృష్టికితెస్తూ సమస్య పరిష్కారంలో అతని నిరంతర కృషి అభినందనీయమన్నారు. అతి త్వరలో రాబోయే విజయదశమి నాటికి 5%+% సేవలను కూడా పొనుగోడు టవర్ ద్వారా అందుబాటులోకి తెచ్చేలా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిల్లా వెంకటేశ్వర్లు, డాక్టర్ మలికంటి శ్రీనివాస్, మెడిసినమెట్ల అప్పయ్య, సుందరి సైదయ్య, షేక్ రంజాన్, గంద్ర వెంకటరెడ్డి తదితరులున్నారు.

# ఆరేపల్లిలో అక్రమ ఇసుక నిల్వలు సీజ్





-రెవెన్యూ అధికారుల మెరుపుదాడి
-ఆర్ ఐ నాగరాజు

మనప్రజాప్రతినిధి//మెదక్ పాపన్నపేట జూన్ 17:ఆరేపల్లిలో అక్రమ ఇసుక దందాకు రెవెన్యూ అధికారులు గట్టి షాకిచ్చారు. మంజీరా నది నుండి అక్రమంగా తరలించి నిల్వ ఉంచిన భారీ ఇసుక కుప్పలను మంగళ వారం నాడు సీజ్ చేశారు. ఈ మెరుపుదాడితో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారికి గట్టి హెచ్చరిక పంపారు.వివరాల్లోకి వెళ్తే, గ్రామ శివారులోని మంజీరా నది నుండి కొందరు అక్రమంగా ఇసుకను తరలించి, గ్రామ సమీపంలోని పంట పొలాల వద్ద పెద్ద ఎత్తున నిల్వ చేస్తున్నారని రెవెన్యూ అధికారులకు పక్కా సమాచారం అందింది. దీనిపై తక్షణమే స్పందించిన ఆర్ఐ నాగరాజు తన సిబ్బందితో కలిసి ఇసుక నిలువ ఉంచిన ప్రాంతానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు.పంట పొలాల వద్ద పరిశీలించగా, సుమారు 25 నుండి 30 ట్రాక్టర్ల లోడ్లకు సరిపడా ఇసుక అక్రమంగా నిల్వ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఈ ఇసుక కుప్పలను సీజ్ చేసిన అధికారులు, తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆర్ఐ నాగరాజు హెచ్చరించారు.

# హత్య కేసులో నిందితుని జీవిత ఖైదు..




మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జూన్ 17:-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.నేరం సంఖ్య: సంఖ్య: కేసు నెం.170/2021 – సెక్షన్ 302 %ఖ్రాజ% ప్రకారం, బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న హత్య కేసులో నిందితుడైన మంగలి భాస్కర్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %ం% సెషన్స్ జడ్జి జి.భవానీచంద్ర తీర్పు ఇచ్చారు. శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధించాలని ఆదేశించారు.కేసు వివరాలలోనికి వెళ్లితే. మాదారం గ్రామం, జిన్నారం మండల నివాసితురాలైన ఫిర్యాది మంగలి లక్ష్మీ తండ్రి నారాయణ, ద్వారా తెలిసినది ఏమనగా ఫిర్యాది చెల్లెలు కొడుకైన మంగలి బాబు తండ్రి సాయిలు, వయస్సు 26 సంవత్సరాలు, వృత్తి: కుల వృత్తి, నివాసం మాదారం గ్రామం, జిన్నారం మండలం. మద్యానికి బానిసై మద్యం సేవించి, ఫిర్యాది అక్క అయిన రాములమ్మను తరుచూ బుతూమాటలు తిట్టేవాడని, ఇట్టి విషయంలో రాములమ్మ కొడుకు మంగలి బాస్కర్, బాబుల మద్య గొడవ జరిగి తేది: 19.11.2021 నాటి రాత్రి అందాజ 7:30 గంటల సమయంలో వారి ఇంటిలోనే నిందితుడు బాస్కర్, బాబు ను మద్యం సీసాతో గొంతు, కడుపులో పొడిచి చంపాడని చట్టరిత్యా తగు చర్య తీసుకోవలసిందిగా బొల్లారం పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు చేయగా అప్పటి యస్.హెచ్.ఒ జి.ప్రశాంత్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి, ఇన్వెస్టిగేషన్ అనంతరం న్యాయ స్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేయగా, కేసు పూర్వపరాలను విన్న గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %ం% సెషన్స్ జడ్జి శ్రీమతి జి.భవానీచంద్ర నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.నిందితుని వివరాలు: మంగలి భాస్కర్ తండ్రి స్వ.కృష్ణ సాయిలు, వయస్సు 25 సంవత్సరాలు, వృత్తి బార్బర్, మాదారం గ్రామం, జిన్నారం మండలం, సంగారెడ్డి జిల్లా. నిందితునికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులు అప్పటి యస్.హెచ్.ఒ. జి.ప్రశాంత్ ఇన్స్పెక్టర్, ఇన్వెస్టిగేషన్ అధికారి, ప్రస్తుత యస్.హెచ్.ఒ. రవీందర్ రెడ్డి ఇన్స్పెక్టర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ అశోక్, కోర్ట్ లైజనింగ్ అధికారి రాజశేఖర్, హెడ్.కానిస్టేబుల్, కె. సత్యనారాయణ ఎస్ఐ. గార్లను ఎస్పీ అభినందించారు.

# మిరాకిల్ మైండ్ స్కూల్ బస్ సీజ్

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి :ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ సామర్థ్య పరీక్షలు ( ఫిట్నెస్) చేయించకుండా విద్యార్థులను పాఠశాలకు చేరవేస్తున్న సిద్ధారం రోడ్లో గల మిరాకిల్ మైండ్ పాఠశాలకు సంబంధించిన స్కూల్ బస్సును మంగళవారం సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే .ఎన్. శ్రీనివాసరావు కేసు నమోదు చేసి సీజ్ చేశారు.బ్రేక్ చేయించకుండా వాహనాలు నడపవద్దని గత నెల రోజులుగా తాను ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, పత్రికా ప్రకటన ద్వారా విద్యా




-మిరాకిల్ మైండ్ స్కూల్ బస్ సీజ్.బస్సులకు బ్రేక్వేయించండి
-ఎం.వి.ఐశ్రీనివాసరావు

సంస్థల యాజమాన్యాల వారికి తెలపడం జరిగిందన్నారు.అయినప్పటికీ నిర్లక్ష్యంగా బ్రేక్ చేయించకుండా, టాక్స్ లు కట్టకుండా బస్సులు నడపడం చే ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. కండిషన్ లేకుండా, బ్రేక్ చేయించకుండా నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# ప్రజా ఉద్యమం తప్పదు







-జులై 17 న రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకో..
-రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి.
-తెలంగాణ జాగృతి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

మనప్రజాప్రతినిధి//మెదక్ జూన్ 17: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ప్రజా ఉద్యమం చేస్తామని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని హెచ్ కన్వెన్షన్ హాల్ లో కామరెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం బీసీ రౌండ్ టేబుల్ సమావేశం లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన కామరెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో కులగలానా చేస్తే దాని వివరాలను బయటపెట్టాలని సవాలు విసిరారు. బీసీలందరూ ఏకమై ముందుకు నడవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ సాధనకై జూలై 17 న రాష్ట్ర వ్యాప్తంగా రైలు రోకో కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.అడగవలసిన చోట అడగకపోతే తీవ్రంగా నష్టపోతామన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తే విద్య, ఉద్యోగం, ఉపాధిలో మెరుగైన అవకాశాలుంటాయి అన్నారు.మహిళలందరూ బిసి బిల్లు కోసం మాట్లాడాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. మెదక్ ఎంపీ గా రఘునందన్ రావు గెలిచిన తర్వాత ఒక్కసారైనా బీసీల గురించి మాట్లాడారని అని ఈ విషయాన్ని ఆయననే ప్రశ్నించాలనీ అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. రిజర్వేషన్ కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే బీసీల అందరి కలిసి ఎన్నికలను జరగనివ్వద్దని తెలిపారు. బిసి బిల్లు వస్తే మాకేంటి అని ఆలోచించేవారికి ఏదో విధంగా అవకాశాలు వస్తాయని తెలిపారు. ఊరు రా ఉద్యమం చేస్తేనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, అలాగే ఊరు రా తిరిగి ఉద్యమం చేస్తే బిసి బిల్లు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు బీసీ సంఘంల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 81 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ప్రభుత్వ వి ప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారితో కలిసి అందజేసిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్ , నాయకులు గజ్వేల్ శంకర్, రాజు యాదవ్ , సాయికృష్ణ, ప్రభాకర్, రఫీక్, అజయ్ కుమార్, సాయి, తదితరులు.

# కేసీఆర్ ని కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మనప్రజాప్రతినిధి//వేడ్చల్ మల్కాజ్గిరి:మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ అధినేత గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిని ఎర్రవల్లి లోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కెసిఆర్ ఎమ్మెల్యే నీ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉన్నత స్థానాలు అవంోది. ంచాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి,



సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య జేఏసీ వెంకన్న, మురుగేష్, మాజీ కాంటోన్మెంట్ బోర్డ్ మెంబర్,పాండు యాదవ్,లడ్డు నరేందర్ రెడ్డి, వంగ రాజేశ్వర్ రెడ్డి,డోలి రమేష్, ఉస్మాన్, ఉపేందర్, హేమంత్ పటేల్, వంశీ, రాజశేఖర్, అరుణ్ రావు, జెకె సాయి గౌడ్, నర్సింగ్ రావు, నిఖిల్ రెడ్డి మర్రి శ్రీను బాచి ,బాబు, వెంకటేష్ కృష్ణ,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సన్మానం

మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జూన్ 17: జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశనికి హాజరైన అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావు. బదిలీ పై వెళుతున్న చైతన్య సీనియర్ సిస్టంట్ ను సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జూనియర్ అసిస్టంట్ గా విధులు నిర్వహించి, సుదీర్ఘ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా అంచలంచలుగా ఎదుగుతూ.. సీనియర్ సిస్టంట్ గా పదోన్నతి



పొందడం అభినందనీయమని, పదోన్నతితో భాద్యత మరింత పెరుగుతుందని గుర్తు చేస్తూ.. బదిలీ పై వెళుతున్న సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో కూడా ఇదే విధంగా ఉత్తమ సేవలను అందించాలని కొరకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఆఫీసు సూపరిటెండెంట్స్ అశోక్, వెంకటేశం, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అనారోగ్య సమస్యలతో వీఆర్ఏ మృతి

గుంటూరు, చేబ్రోలు జూన్ 17 (మన ప్రజా ప్రతినిధి) : అనారోగ్యం, కారణంగా గుంటూరు జిల్లా, చేబ్రోలు వీఆర్ఏ మంచాల వెంకయ్య(60) మంగళవారం తుది శ్వాస విడిచారు. వెంకయ్య గత 30 ఏళ్లుగా గ్రామ రెవెన్యూ సహాయకులుగా విధులు నిర్వహిస్తూ వస్తున్నారు. మంచి వ్యక్తిత్వం, మృదుస్వభావం కలగలిసిన వెంకయ్య గ్రామంలో అందరికీ సుపరిచితుడు భార్య మరియమ్మ 9 నెలల క్రితమే మృతి చెందారు వీరికి ఆరుగురు సంతానం. వెంకయ్య మరణ సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు ఆర్ ఐ.పెరుగు శ్రీనివాసరావు, వీఆర్వో. కస్తూరి శ్రీనివాసరావు వెంకయ్య దహన సంస్కారాలకు ఆయన నివాసం వద్దకు వెళ్లి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందజేసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



# లోతట్టు ప్రాంతాలను పూడ్చే పనులు వేగవంతం

మనప్రజాప్రతినిధి/?కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్//తేది జూన్ 17 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను మరియు రోడ్లపై ఏర్పడిన గుంతలను గుర్తించి వాటిని భవన నిర్మాణ వ్యర్థాలతో పూడ్చే కార్యక్రమం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శరవేగంగా కొనసాగుతోంది. 100 రోజుల ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా ఈ చర్యలు చేపట్టబడినట్లు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్



తెలిపారు. వర్షాకాలం సందర్భంగా వర్షాలు ముంచెత్తుతున్న నేపథ్యంలో రోడ్డు భద్రతను మెరుగుపరచడం, నీరు నిలిచే సమస్యలను నివారించడం లక్ష్యంగా ఈ పనులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ప్రజలందరూ తమ ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వకుండా పరిశుభ్రత పాటించాలని, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు అవకాశం ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ కోరారు. ఇళ్ల నుండి వచ్చే తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ఇప్పటివరకు ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వ్యాపారులు వెంటనే లైసెన్స్ తీసుకోవాలని, లేకపోతే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, బాలే అశోక్, మెప్మా సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద మృతుడు కుటుంబానికి అండగా హరీష్ రావు

మనప్రజాప్రతినిధి//నంగునూరు జూన్ 17 :నంగునూరు మండలం నాగరాజుపల్లి గ్రామం గొల్ల కురుమ నిరుపేద కుటుంబానికి చెందిన ముక్కెర రాజయ్య (62) సోమవారం మధ్యాహ్నం కాలుజారి బావిలో పడి అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది ఇట్టి విషయాన్ని నాగరాజు పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పాకాల కల్పనా బాబు బీ ఆర్ యస్ మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లగా విషయం తెలుసుకున్న హరీష్ రావు తక్షణ ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలను గ్రామ పెద్దల సమక్షంలో మృతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం




జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పాకాల కల్పనా బాబు పార్టీ అధ్యక్షులు దుబ్బుడు శ్రీకాంత్ రెడ్డి ముక్కెర మల్లేశం పాకాల రవి రాజిరెడ్డి గుండెల్లి సంపత్ అనిల్ రెడ్డి మహేందర్ చెరువు శ్రీనివాస్ చెరువు రాజ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ మల్కాజ్గిరి :ప్రజా నాయకుడు, కార్మిక నాయకుడు, డ్రైవర్ల సంఘాల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి శాసనసభ్యులు, మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మర్రి అరుంధతి ఆసుపత్రి లో అన్నదాన కార్యక్రమం జరపడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఎల్ ఆర్






ఐ టి గ్రూప్స్ చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి , మర్రి దిరన్ రెడ్డి , పాల్గొనడం జరిగింది. మర్రి అరుంధతి ఆసుపత్రి లో పేషెంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్టియు టాక్స్ మరియు గిగ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అత్తినమొని నాగేష్ కుమార్, పంజా రాజు యాదవ్,పోతురాజు వీరయ్య, జిల్లెల మహేందర్ రెడ్డి,సంతోష్ గుప్త,రఫీఉద్దీన్,అబ్బి కనకయ్య, స్వామి,అరవింద్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సిసిడిఎ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,గాజుల కిరణ్ కుమార్ ,చంద్ర కిరణ్ ,విశిష్ట అతిథి గాయకుడు దప్పు స్వామి ,ఇట్టి కార్యక్రమానికి సహకరించిన హాస్పిటల్ సిబ్బంది ఉదయ్ , నాగేందర్ , శ్రేయోభిలాషులు, మర్రి రాజశేఖర్ రెడ్డి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఏఈ స్వరూప

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో రామ్ రెడ్డి అనే కాంట్రాక్టర్ నుంచి లక్ష 20 వేల రూపాయలు లంచం చర్లపల్లి ఏఈ స్వరూప తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. లంచం తీసుకుంటూ పట్టుబడిన చర్లపల్లి ఏఈ స్వరూప సదరు కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించడానికి లక్ష 20 వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్టర్ ను ఒత్తిడి చేయడంతో కాప్రా మున్సిపల్ కార్యాలయం గేటు దాటేలోపు ఏ ఈ స్వరూప ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని లక్ష 20 వేల రూపాయలు



స్వాధీనం చేసుకున్నారు. గతంలో కూడా ఏ ఈ స్వరూప పై కాంట్రాక్టర్లను లంచాల కోసం వేధింపులకు గురి చేసిందని ఆరోపణలు ఉన్నాయి.